పాఠ్య పుస్తకాలు పంపిణీ

పలాసజూన్ 12 (ప్రభన్యూస్)ః పలాస మండల రిసోర్స్ కేంద్రం వద్దబుధవారం పలాస మండల విద్యాశాఖాధికారులు సిహెచ్ శ్రీనివాసరావు, చెరుకుపల్లి సత్యం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 7315 మంది విద్యార్థులు ఉండగా 64147 పాఠ్యపుస్తకాలు అవసరం కాగా సుమారు 50 వేలు పాఠ్యపుస్తకాలు వచ్చాయని, వాటిని మండలంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకా రావాల్సిన పాఠ్యపుస్తకాలు వచ్చిన వెంటనే విధ్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ పి బాలరాజు, శివ కుమార్, పిఆర్పీలు శేషగిరి, సునీల్, కేశవరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

పదవికి రాజీనామా చేసిన పిఎసిఎస్ అధ్యక్షుడు

ఎచ్చెర్ల, జూన్ 12 (ప్రభ న్యూస్)ః మండలం ఎస్ఎంపురం పిఎసిఎస్ అధ్యక్ష పదవికి సనపల నారాయణరావు బుధవారం నాడు రాజీనామా చేసారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ ఓటమి చెందడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తన రాజీనామ పత్రాన్ని పిఎసిఎస్ సిఈఒకు అందజేసినట్లు పత్రికలవారికి తెలిపారు.

టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు ప్రమాణోత్సవం వీక్షణ

పలాస జూన్ 12 (ప్రభా న్యూస్) ః తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బుధవారం విజయవాడ గన్నవరం సమీపం కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ప్రమాణస్వీకారం చేశారు. పలాస టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన టీవీలో ప్రచారం అవుతున్న చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం ఉత్సవాన్ని పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ అధికారులు వీక్షించారు. అనంతరం పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి చంద్రబాబు నాయుడు పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ, మల్లా శ్రీనివాసరావు, పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం సందర్భంగా సంబర వాతావరణం

సోంపేట,జూన్ 12(ప్రభన్యూస్)ః రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటుగా 25 మంది రాష్ట్ర మంత్రుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని సందర్భంగా సోంపేట పట్టణంలో దీపావళి మాదిరిగా బాంబుల మోత మోగి పండగ వాతావరణం నెలకొంది. ఈ మేరకు బుధవారం సోంపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతల ఆధ్వర్యం లో గాంధీ మండపం వద్ద పెద్ద సంఖ్యలో తెదేపా కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు జనసైనికులు చేరుకుని చంద్రబాబు జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ బాంబుల వర్షం కురిపిస్తూ దీపావళిని తలపించేలా సంబర వాతావరణం నెలకొల్పారు. సోంపేట ప్రధాన రహదారితో పాటుగా పలు వీధుల్లో టపాసులు కలుస్తూ సందడి చేశారు. ఆ ఏ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు సూరాడ. చంద్ర మోహన్ చిత్రాడ శ్రీనివాసరావు, చిత్రాడ.శేఖర్, బీన ఆనందరావు, బెల్లాన శ్రీకాంత్, దూసి మధు, బీన ఈశ్వరరావు, తెలుకుల. తిరుపతి రావు, బార్ల చిన్న బాబు కర్రీ గోవింద్ రెడ్డి, సాన షణ్ముఖరావు, సానా.మోహన్ రావు, సానా నాగేశ్వరరావు, నిట్ట గోపాల్, రెల్ల శ్రీనివాస రావు,బీన ప్రదీప్, బంజు మణికంఠ, బీన.పవన్ మడ్డు. రాజారావు, దున్న జోగారావు, ప్రదీప్ బెజ్జో బాతుపూరి. అశోక్ తో పాటుగా పెద్ద సంఖ్యలో తెదేపా జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొని ఆరోగ్యం కంటి ఆసుపత్రి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు ప్రూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

జేఈఈ మెయిన్స్, ఎంసెట్‌లో
మెరిసిన కళ్యాణి విద్యార్థిని

కవిటి, జూన్ 12(ప్రభ న్యూస్): జేఈఈ మెయిన్స్, ఎంసెట్ లో మెరిసిన కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని మార్పు సాయిస్ఫూర్తి ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ లో 6728 ర్యాంకు , ఏపీ ఎంసెట్ లో 2364 ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా బుధవారం శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థిని మార్పు సాయిస్ఫూర్తి కి కళ్యాణి స్కూల్ కరస్పాండెంట్ లోల్ల రాజేష్, మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ప్రస్తుత కోఆప్షన్ సభ్యులు పాండవ శేఖర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాజేష్ మాట్లాడుతూ ప్రైమరీ విద్య నుంచి ఉన్నత విద్య వరకు కళ్యాణి స్కూల్లో చదివి కవిటి మారుమూల ప్రాంతం నుంచి కార్పొరేట్ వాళ్లకి దీటుగా ఉత్తమ ర్యాంకులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ మాదిన రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

నౌపాడలో గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు

సంతబొమ్మాళి, జూన్ 12 (ప్రభా న్యూస్) గర్భిణులు వైద్యుల సలహాలు పాటించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుంటే ఆరోగ్యంగా ఉంటారని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నందిని పేర్కొన్నారు. బుధవారం నౌపడ ప్రభుత్వ ఆసుపత్రిలో జెమ్స్ ఆధ్వర్యంలో 47 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, స్కానింగ్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నందిని గర్భిణులు పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, తీసుకోవలసిన పౌష్టికాహారం గర్భిణులకు తెలిపారు. అలాగే సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెమ్స్ ఆధ్వర్యంలో 25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నౌపడ వైద్యాధికారిణి ఓ.పరిమళ, సంతబొమ్మాళి వైద్యాధికారిణులు డాక్టర్ సంధ్యారాణి శివరంజని , జెమ్స్ వైద్యాధికారిణులు గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య, రేడియాలజిస్ట్ డాక్టర్ మాలతి, మేనేజర్ చిన్నారావు, ఏరియా మేనేజర్ అప్పన్న, పీఆర్ఓ రమేష్ బాబు, వైద్య సిబ్బంది , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
సోంపేట బ్రాంచ్ (5737)
ఫోన్: 08947-233033, 8331018737

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయదమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకు శాఖనందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, నోటీసులు పంపినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా దిగువ ఖాతాదారులకి తెలియజేయునది ఏమనగా తేది **02.07.2024** మధ్యాహ్నం 1.00 గంటలోపుగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంకుకు చెల్లించి మీరు తాకట్టుగా ఉంచిన బంగారపు వస్తువులను విడిపించుకొనవచ్చును లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో **తేది. 02.07.2024 మంగళవారం సా॥ 04:00 గం॥లకు** బహిరంగ వేలము వేసి మీ పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరిత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
180223750449	కదంబల ప్రసాద్, C/o కదంబల అప్పన్న, 2-157, కె కాపనుకుర్తి కవిటి, శ్రీకాకుళం-532322	5.7 గ్రా.

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనువారు 02.07.2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "కెనరా బ్యాంక్, సోంపేట బ్రాంచ్" పేరున కెనరా బ్యాంక్ డి.డి. తీయవలెను. (2) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (3) మరిన్ని వివరములకు బ్రాంచ్‌ను సంప్రదించండి. ఫోన్: 8331018737.
తేది: 10.06.2024, ప్రదేశం: సోంపేట
సం/- బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్

మాజీ వైస్ ఎంపీపీ బచ్చలరాజు మృతి

వజ్రపుకొత్తూరు,జూన్12 (ప్రభ న్యూస్) : టీడీపీ సీనియర్ నేత, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు, కొమరల్తాడ మాజీ సర్పంచ్ బచ్చల రాజు అనారోగ్యం తో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆయన కాశీబుగ్గలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెం దారు. మూడు పర్యాయాలు కొమరల్తాడ సర్పంచ్ గా సేవలు అందించారు. కొత్తపేట వనసంరక్షణ సమితి అధ్యక్షుడు గా కూడా పని చేసారు. డాక్టర్ కొర్ల రేవతీపతి ఎమ్మెల్యే గా ఉన్నసమయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గా బచ్చల రాజు కు అవకాశం కల్పించారు. ప్రస్తుతం టీడీపీ సమన్వయ కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు. కుమారులు రంజిత్ కుమార్ వర్మ, విజయ్ కుమార్ వర్మ ఉన్నారు. ఆయన మృతి పట్ల మాజీ ఎంపీపీ మల్లా సూర్యనారాయణ, సర్పంచ్ చింత రాజు, మాజీ సర్పంచ్ లు అట్టాడ రఘు, నారాయణస్వామి తదితరులు సంతాపం తెలిపారు. టీడీపీ కి ఆయన లేని లోటు తీరనిది అని సంతాపం ప్రకటించారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే నిర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **27.06.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జాబ్లీహిల్స్	101042517522	పెయ్యల మాధురి	తండ్రి బాబూరావు	1 13, పెయ్యలవానిపేట, తోటపాలెం, శ్రీకాకుళం, ఆం.ప్ర-532005.	28/08/2023	137,988.20
జాబ్లీహిల్స్	101042517523	పెయ్యల మాధురి	తండ్రి బాబూరావు	1 13, పెయ్యలవానిపేట, తోటపాలెం, శ్రీకాకుళం, ఆం.ప్ర-532005.	28/08/2023	180,031.47
ఇండోర్	101042517088	తమ్మినేని హెచ్ ప్రసాద్	కేరాఫ్ తమ్మినేని భాస్కర్‌రావు	డి.నెం.7 240 శ్రీరామ కాలనీ, బెక్కలి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ -532201	25/07/2023	55,044.53

వేలం తేది : 27.06.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్